AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.02/2021/SP/TS** **Date: 16-01-2021**

**శ్రీ సత్యసాయి సేవా సమితి, భజన మండలి, భజన మందిరముల పునః ప్రారంభం గురించి అఖిల భారత అధ్యక్షుల వారి సూచనల సారాంశం :**

ఆత్మీయ సాయి సోదర సోదరీ మణులకు,
సాయిరాం!

**2021** జనవరి **1** వ తేదీనాడు అఖిల భారత అధ్యక్షులు, శ్రీ సత్యసాయి జాతీయ సలహా మండలి సభ్యులు సమావేశమై శ్రీ సత్యసాయి సేవా సమితి, భజన మండలి, భజన మందిరముల పునః ప్రారంభం గురించి చర్చించి ఈ క్రింది సూచనలు అందించారు.

1) దేశంలో కొన్ని ప్రాంతాల్లో కోవిడ్ ఇంకా ఇబ్బంది పెట్టే స్థాయిలో ఉన్నది, మరి కొన్ని ప్రాంతాల్లో కోవిడ్ మహమ్మారి స్ట్రెయిన్ రూపంలో ఉన్నది. అయితే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన సడలింపులతో చాలా వరకు సాధారణ జీవన స్థితిగతులు నెలకొల్పబడడం చూస్తున్నాం. ప్రార్థనా స్థలాలు, దేవాలయాలు తెరుచుకోవచ్చని ప్రభుత్వం సడలింపు ఇస్తూ, సామాజిక దూరం పాటించడం, మాస్క్ విధిగా ధరించడం, పాల్గొను సభ్యుల పరిమితి, శ్యానిటైసర్ వాడడం లాంటి షరతులు విధించిన సంగతి అందరికీ తెలిసిందే.

2) సంస్థ సభ్యులు, భక్తులు, బాధ్యులు చాలా మంది మందిరములను, సమితులను తెరవాలని మరియు మందిరములో భజనలు, సేవా కార్యక్రమాలు పునరుద్ధరించాలని ఉత్సాహం చూపుతున్నారు కావున, కోవిడ్ / స్ట్రెయిన్ మహమ్మారి విస్తారంగా ఉన్న పట్టణాలు / గ్రామాలలో తప్ప పరిస్థితి సాధారణంగా

- రెండవ పేజీ

ఉన్న సమితి / భజన మండలిలలో ప్రభుత్వ ఆదేశములైన సామాజిక దూరం పాటించడం, మాస్క్ విధిగా ధరించడం, శ్యానిటైసర్ వాడడం, పాల్గొను సభ్యుల పరిమితి లాంటి అన్ని షరతులను తూ.చ. తప్పకుండా పాటిస్తూ మందిరములో భజన నిర్వహణ పునః ప్రారంభించవచ్చు.

3) సేవా కార్యక్రమాలు నిర్వహణలో ఏమేమి చేయవచ్చు అనునవి రాష్ట్ర ఉపాధ్యక్షులు/ జిల్లా అధ్యక్షులు సమాలోచన చేసి, ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ చేయదగిన సేవల్ని మాత్రమే చేయాలి. (రాష్ట్ర అధ్యక్షులకు ఎప్పటికప్పుడు తెలియ పరుస్తూ)

4) మిగిలిన ప్రదేశాలలో, ఎక్కడైతే సాధారణ స్థితిగతులు నెలకొల్పబడలేదో, మందిరములు/ సమితులు తెరవడంపై శివరాత్రి తర్వాత వాక్సిన్ అందుబాటును కూడా పరిగణలోకి తీసుకొని అప్పటి పరిస్థితిని బట్టి నిర్ణయించవచ్చు.

5) ముఖ్య కేంద్రాలైన సుందరం, దర్మక్షేత్ర, శివం, న్యూఢిల్లీ లోని అంతర్జాతీయ కేంద్రాలలో ప్రశాంతి నిలయం మాదిరిగానే పరిమితమైన సింగర్స్ తో లైవ్ భజనలు కొనసాగించవచ్చు. ప్రశాంతి నిలయం మాదిరి అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ పరిమిత సంఖ్యలో భక్తులు పాల్గొనవచ్చు.

అఖిల భారత అధ్యక్షుల వారు ఇచ్చిన ఆదేశాలను పరిగణలోకి తీసుకొని, జిల్లా అధ్యక్షులు అందించిన సమాచారం మేరకు భజన కేంద్రములకు, సమితి, భజన మండలిలు తెరుచుకోవడానికి అనుమతి ఇవ్వబడును.

జిల్లా అధ్యక్షులు పూర్తి బాధ్యత తీసుకొని, అన్ని రకాల ప్రభుత్వ ఆదేశాలను తూ. చ. తప్పకుండా ప్రతి సమితి భజన మండలి పాటించేలా చూసుకోవాలని మనవి.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్